# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు | చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 169 (కాంప్లిమెంటరీ కాపీ) 26-4-2024 పేజీలు : 14

Digital Edition




# రిజర్వేషన్ల రద్దుకు కుట్ర

- అందుకే బీజేపీ 400 సీట్లు కావాలంటోంది
- లోక్‌సభ ఎన్నికలు రిజర్వేషన్లపై రెఫరెండమే!
- మోదీ రాకముందు మనదేశ అప్పు 54 లక్షల కోట్లు
- పదేళ్లలో ఆయన 113 లక్షల కోట్లు అప్పు చేశారు
- డబులింజన్ అంటే.. అదానీ, ప్రధాని: రేవంత్‌రెడ్డి
- 'నయవంచన.. పదేళ్ల మోసం-వందేళ్ల విధ్వంసం'
- పేరిట బీజేపీపై చార్జిషీట్ విడుదల
- బీజేపీ అంటే బ్రిటిష్ జనతాపార్టీ: సీఎం రేవంత్
- కంటోన్మెంట్‌ను గ్రేటర్‌లో కలుపుతామని హామీ
- నేడు పెద్దశంకరంపేటలో జనజాతర సభకు సీఎం

హైదరాబాద్/సిటీ, రాజేంద్రనగర్, నారాయణ్‌ఖేడ్, ఏప్రిల్ 25:

భారత రాజ్యాంగంపై ఆఖరి యుద్ధం ప్రకటించిన బీజేపీ.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల రద్దుకు కుట్ర చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అందుకే ఆ పార్టీ 400 సీట్లు కావాలంటోందని.. పార్లమెంటు ఉభయసభల్లో ప్రతిపక్షాలను అదిరించి, బెదిరించి ఓటు బలంతో రిజర్వేషన్ల రద్దుకు కంకణం కట్టుకుందని మండిపడ్డారు. రిజర్వేషన్లు ఉండాలా?వద్దా? అనే అంశంపై రెఫరెండమే ప్రస్తుతఎన్నికలని ఆయన పేర్కొన్నారు. బీజేపీకి వేసే ప్రతి ఓటూ రిజర్వేషన్లు తీసేయడానికి ఉపయోగపడుతుందన్నారు.



## ఎన్నికేదైనా జెండా సిరిసిల్లదే

- పార్లమెంట్ ఎన్నికలకు ఆర్డర్లు.. ఫుల్
- నేత కార్మికులకు చేతినిండా పని

– సిరిసిల్ల:దేశంలో ఎక్కడ ఎన్నికల జరిగినా అక్కడ సిరిసిల్ల జెండా ఎగరాల్సిందే. సిరిసిల్ల నేతన్నల నైపుణ్యాన్ని మెచ్చిన రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి రాజకీయ పార్టీలు తమ ప్రచార జెండాలు, కండువాలు, ఇతర వస్త్ర సామాగ్రి ఆర్డర్లను సిరిసిల్ల నేతన్నలకు ఇస్తున్నారు.



### రెండో దశ ఎన్నికల

## అభ్యర్థుల్లో ధనవంతులెవరంటే.?!

ఢిల్లీ: రెండో దశ పోలింగ్ శుక్రవారం (ఏప్రిల్ 26) రోజున జరగనుంది. ఈ దశలో పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు, ఒక బిజెపి అభ్యర్థి అందరిలోకి అత్యధిక ధనవంతులుగా అగ్రస్థానంలో నిలిచారు. నామినేషన్లతోపాటు అభ్యర్థులు ఇసికి దాఖలు చేసిన అఫిడవిట్‌లను పరిశీలించిన అనంతరం అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడిఆర్) రూపొందించ,ిన జాబితా ఆధారంగా 33 శాతం మంది కోటీశ్వరులుగా ఉన్నారు.

## రిజర్వేషన్ల రద్దుకు కుట్ర

**అందుకే బీజేపీ 400 సీట్లు కావాలంటోంది**
**లోక్‌సభ ఎన్నికలు రిజర్వేషన్లపై రెఫరెండమే!**
**మోదీ రాకముందు మనదేశ అప్పు 54 లక్షల కోట్లు**
**పదేళ్లలో ఆయన 113 లక్షల కోట్లు అప్పు చేశారు**
**డబులింజన్ అంటే.. అదానీ, ప్రధాని: రేవంత్‌రెడ్డి**
**'నయవంచన.. పదేళ్ల మోసం-వందేళ్ల విధ్వంసం'**
**పేరిట బీజేపీపై చార్జిషీట్ విడుదల**
**బీజేపీ అంటే బ్రిటిష్ జనతాపార్టీ: సీఎం రేవంత్**
**కంటోన్మెంట్‌ను గ్రేటర్‌లో కలుపుతామని హామీ**
**నేడు పెద్దశంకరంపేటలో జనజాతర సభకు సీఎం**


**హైదరాబాద్/సిటీ, రాజేంద్రనగర్, నారాయణ్‌ఖేడ్, ఏప్రిల్ 25:**

భారత రాజ్యాంగంపై ఆఖరి యుద్ధం ప్రకటించిన బీజేపీ.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల రద్దుకు కుట్ర చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అందుకే ఆ పార్టీ 400 సీట్లు కావాలంటోందని.. పార్లమెంటు ఉభయసభల్లో ప్రతిపక్షాలను అదిరించి, బెదిరించి ఓటు బలంతో రిజర్వేషన్ల రద్దుకు కంకణం కట్టుకుందని మండిపడ్డారు. రిజర్వేషన్లు ఉండాలా?వద్దా? అనే అంశంపై రెఫరెండమే ప్రస్తుతఎన్నికలని ఆయన పేర్కొన్నారు. బీజేపీకి వేసే ప్రతి ఓటూ రిజర్వేషన్లు తీసేయడానికి ఉపయోగపడుతుందన్నారు. రిజర్వేషన్లు ఉండాలి అనేవాళ్లు కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని కోరారు. గురువారం గాంధీభవన్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రేవంత్.. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులతో కలిసి 'నయవంచన.. పదేళ్లమోసం-వందేళ్ల విధ్వంసం' పేరిట బీజేపీపై రూపొందించిన చార్జ్‌షీట్‌ను విడుదల చేశారు. బీజేపీ కుట్రల గురించి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఎన్నికలకు ముందు మోదీ ఇచ్చిన పలు హామీల అమలులో ఎలా విఫలమైందీ రేవంత్ గణాంకాలతో సహా వివరించారు. ప్రధాని మోదీ దేశాన్ని రూ.168 లక్షల కోట్ల అప్పుల ఊబిలో ముంచారని విమర్శిచారు. గతంలో 14 మంది ప్రధానులు రూ.54 లక్షల కోట్లు అప్పులు చేస్తే.. మోదీ ప్రభుత్వం కేవలం పదేళ్లలో రూ.113 లక్షల కోట్లు అప్పులు చేసిందని ఆరోపించారు. అరవై ఏళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడబెట్టిన ఆస్తులను మోదీ ప్రభుత్వం పదేళ్లలో కార్పొరేట్‌లకు కట్టబెట్టిందని విమర్శించారు. 2025 నాటికి ఆరెస్సెస్ ఆవిర్భవించి వందేళ్లు అవుతుందని.. అప్పటికి రిజర్వేషన్లు రద్దు చేయాలనే విధానంతో సంఘ్ ఉందని, ఆ విధానాన్నే బీజేపీ అమలు చేస్తోందని ధ్వజమెత్తారు. మండల్ కమిషన్ సిఫారసు మేరకు ఓబీసీలకు రిజర్వేషన్లు అమలు చేస్తే కమండల్ పేరిట కమలనాథులు రిజర్వేషన్లను వ్యతిరేకించారని గుర్తుచేశారు. అలాంటిది.. వర్గీకరణ కోసం కొట్లాడినవారు ఇప్పుడు బీజేపీకి ఎందుకు మద్దతు ఇస్తున్నారో తెలియడం లేదన్నారు. తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ వైపు నిలబడవద్దని సూచించారు. కుల గణన పూర్తిచేసి, దేశంలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలుకు రాహుల్‌గాంధీ కట్టుబడి ఉన్నారని రేవంత్ పేర్కొన్నారు. అంతకు ముందు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ పదేళ్లలో దేశంలోని అన్ని వర్గాలకూ బీజేపీ అన్యాయం చేసిందని మండిపడ్డారు. 'సబ్‌కా సాథ్.. సబ్‌కా విశ్వాస్' అంటూ ప్రధాని మోదీ అందరి ఓట్లూ తీసుకుని.. 'సబ్‌కా సత్తెనాశ్' అంటూ అన్ని వర్గాలనూ అథోగతిపాలు చేశారని ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జ దీపాదాస్ మున్షీ నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు ఎ.అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**లక్ష కోట్లతో మూసీ అభివృద్ధి..**

ఎన్నికల ప్రచారంలో భాగంగా.. సీఎం రేవంత్ గురువారం రాత్రి చేవెళ్ల ఎంపీ అభరిథ్థి రంజిత్ రెడ్డితో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని హైదర్‌గూడ, అత్తాపూర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బీజేపీ అంటే.. బ్రిటిష్ జనతా పార్టీ అని.. ఆ పార్టీది బ్రిటీషోళ్ల ఎజెండా అని ధ్వజమెత్తారు. దేశ ప్రజలను బానిసలుగా చేసి దోచుకున్న ఈస్టిండియా కంపెనీ గుజరాత్‌లోని సూరత్ నుంచి వచ్చిందని.. దాన్ని ఆదర్శంగా తీసుకున్న మోదీ, అమిత్ షా కూడా సూరత్ నుంచే వచ్చారని విమర్శించారు. బ్రిటిష్ వాళ్లు ఉన్నప్పుడు దేశంలో రిజర్వేషన్లు లేవని.. ఇప్పుడు కూడా లేకుండా చేసేందుకు బీజేపీ నేతలు కుట్రపన్నుతున్నారని మండిపడ్డారు. పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయలేదని ఆగ్రహం వెలిబుచ్చారు. కేసీఆర్ బస్సుయాత్రను చూస్తుంటే.. వంద ఎలుకలను తిన్న పిల్లి తీర్థయాత్రలకు పోయినట్టుందని ఎద్దేవా చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ సచివాలయానికి రాలేదని.. ప్రజలను ప్రగతిభవన్‌కు రానివ్వలేదని విమర్శించారు. రూ.లక్ష కోట్లతో మూసీనదిని అభివృద్ధి చేస్తానని సీఎం ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. లక్ష ఓట్ల ఆధిక్యంతో రంజిత్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని పిలుపునిచ్చారు. కాగా.. ప్రచారంలో భాగంగా హైదర్‌గూడకు చేరుకున్న సీఎం రేవంత్ సమక్షంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉప్పర్‌పల్లికి చెందిన సామ ఇంద్రపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం... కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేశ్, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డితో కలిసి కంటోన్మెంట్ పరిధిలోని అన్నానగర్‌లో గురువారం రాత్రి సీఎం రోడ్‌షో నిర్వహించారు. వారిద్దరినీ గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొడంగల్‌లో ఎన్నో కుట్రలతో ఓడిన తనను.. మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తనను లోక్‌సభకు పంపారని గుర్తుచేసుకున్నారు. కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో కలిపితేనే ఆ ప్రాంత సమస్యలు పరిష్కారమవుతాయని సీఎం పేర్కొన్నారు. కాగా.. ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పెద్దశంకరంపేటలో శుక్రవారం నిర్వహించనున్న కాంగ్రెస్ జనజాతర సభలో రేవంత్ పాల్గొననున్నారు.

రేవంత్ ప్రసంగిస్తుండగా రోడ్ షోకు హాజరైన ఒక వ్యక్తి స్పృహతప్పి పడిపోయాడు.



వెంటనే ప్రసంగాన్ని ఆపిన సీఎం.. అతడికి వెంటనే నీరు తాగించాలని, పక్కనే ఉన్న తన కాన్వాయ్‌లోని అంబులెన్స్‌లోకి తీసుకెళ్లి ప్రథమచికిత్స చేయాలని వైద్యులకు వేదికపైనుంచే సూచించారు. దీంతో రేవంత్ భద్రతా సిబ్బంది హుటాహుటిన ఆ వ్యక్తిని అంబులెన్స్‌లోకి తీసుకెళ్లగా వైద్యులు చికిత్స చేశారు. ఈ పరిణామాలను గమనించిన ప్రజలు సీఎం.. సీఎం అంటూ పెద్దపెట్టున జయజయధ్వానాలు చేశారు.

## రక్తంతో సీఎం రేవంత్ చిత్రపటం

**సీఎంకు కానుకగా అందించిన యువకుడు**

మడికొండ, వరంగల్ కార్పొరేషన్: తన రక్తంతో అభిమాన నాయకుడి చిత్రపటాన్ని గీయించి తాను ఎంతగానో ఇష్టపడే నేతపై ప్రేమను చాటుకున్నాడో యువకుడు. హనుమకొండ జిల్లాకు చెందిన తోట పవన్.. రేవంత్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేస్తున్నారు. ఓ సారి పవన్‌పై దాడి జరగడంతో రేవంత్‌రెడ్డి పరామర్శించారు. "భయం వద్దు.. నేనున్నా" అంటూ తనలో ధైర్యం నింపారని, అప్పటి నుంచి ఆయనపై అభిమానం మరింతగా పెరిగిందని పవన్ తెలిపారు. ఈ క్రమంలో తన రక్తంతో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రం గీయించాడు. బుధవారం మడికొండలో జరిగిన జన జాతర సభలో సీఎంకు బహుమతిగా అందజేసి అభిమానాన్ని చాటుకున్నాడు. కాగా, జనజాతర సభలో ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంపై హనుమకొండ జిల్లా వంగపహాడ్ గ్రామానికి చెందిన రైతులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం నిర్ణయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ.. ముఖ్యమంత్రి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. గత ప్రభుత్వాలు రైతులను పట్టించుకోలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే రైతులను అక్కున చేర్చుకుందని కొనియాడారు.

## దేవుని పేరుతో ఒకడు, దేవుని మీద ఒట్టేసి మరొకడు

**- అక్షింతలు, పులిహోర, కాషాయ జెండా పేదల కడుపు నింపవు**
**- రెండు లక్షల రుణమాఫీ ఎందుకు చేయలేదో చెప్పాలి**
**- 400 మెగావాట్ల ప్రాజెక్టును ఆంధ్రకు అప్పజెప్పారు**
**- అమలు గాని హామీలు**
**-నేడు కాంగ్రెస్ ఓట్లు ఎలా అడుగుతుంది : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యాఖ్యలు**




**-భువనగిరి:**

దేవుని పేరు చెప్పి ఒకడు ఓట్లు అడుగుతుండే, మరొకడు ఏ ఊరికి వెళ్తే ఆ ఊరి దేవునిపై ఒట్టేసి వరాలిస్తున్నాడు.. వీరిద్దరూ మోసకారులేనని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ఉద్దేశించి తీవ్ర విమర్శలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేపట్టిన బస్సుయాత్ర గురువారం సాయంత్రం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ మాట్లాడారు. ఎన్నో ఉద్యమాలు, పోరాటాల ద్వారా తెచ్చుకున్న తెలంగాణలో పదేండ్లపాటూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ మాత్రం ఏ వర్గం ప్రజలకూ మేలు చేయలేదన్నారు. భువనగిరి మున్సిపల్ చైర్మెన్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి చైర్మెన్ అయితే, బీజేపీ అభ్యర్థి వైస్ చైర్మెన్ దక్కించుకున్నారన్నారు. దీంతో ఎవరు ఎవరికి బీ టీమో తేలిపోయిందని ఎద్దేవా చేశారు. విద్యుత్ మోటార్లకు మీటర్లు పెట్టాలని మోడీ తనపై ఒత్తిడి చేసినా.. ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తానని బెదిరించినా రాష్ట్రానికి 25 వేల కోట్లను ఇవ్వకుండా అడ్డు తగిలినా రైతుల పక్షాన నిలబడ్డానని గుర్తు చేశారు. రాష్ట్రానికి మెడికల్ కాలేజీలు, నవోదయ కాలేజీలు ఇవ్వలేదన్నారు. ఆంధ్రలో ఏడు మండలాలు కలిపినందుకా.. 400 మెగావాట్ల ప్రాజెక్టును ఆంధ్రకు అప్పజెప్పినందుకా.. విద్యుత్ కొరత సృష్టించినందుకా బీజేపీకి ఓటు వేయాలి అని ప్రశ్నించారు. ఈ తెలంగాణ మీది.. ఈ భవిష్యత్ మీది.. పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. అధికారం నుంచి కేసీఆర్ పక్కకు పోగానే కాంగ్రెస్ ప్రభుత్వం నాగార్జునసాగర్ ప్రాజెక్టు కేఆర్ఎంబీకి అప్పగించి తెలంగాణ రైతులకు తీరని అన్యాయం చేసిందన్నారు. రెండు లక్షల రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి హామీలు అమలు చేయిస్తారని తెలిపారు. 225 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే సీఎంతోపాటు మంత్రులు కూడా కనీసం ఆ కుటుంబాలను పరామర్శించలేదన్నారు. కల్యాణ లక్ష్మి పథకానికి అదనంగా తులం బంగారం ఇస్తామని ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. అదంతా అబద్ధం.. తులం తుస్సుమన్నది ధాన్యం బోనస్ బోగస్ అయిందని ఎద్దేవా చేశారు.

తమ పార్టీ సెక్యులర్ పార్టీ అని చెప్పారు. తన బిడ్డ జైలుకు వెళ్తే భయపడేది లేదన్నారు. తాను పోరాడుతానని ఏనాడూ లొంగిపోనన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ పట్టుదల కలిగిన నిజాయితీపరుడని చెప్పారు. క్యామ మల్లేష్‌ను గెలిపించడానికి కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, ఎలిమినేటి ఉమా మాధవ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి, గొంగిడి సునీత, గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, జి.కిషన్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, నాయకులు దేశపతి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రెండో దశ ఎన్నికల అభ్యర్థుల్లో ధనవంతులెవరంటే.?!

ఢిల్లీ: రెండో దశ పోలింగ్ శుక్రవారం (ఏప్రిల్ 26) రోజున జరగనుంది. ఈ దశలో పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు, ఒక బిజెపి అభ్యర్థి అందరిలోకి అత్యధిక ధనవంతులుగా అగ్రస్థానంలో నిలిచారు. నామినేషన్లతోపాటు అభ్యర్థులు ఇసికి దాఖలు చేసిన అఫిడవిట్‌లను పరిశీలించిన అనంతరం అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడిఆర్) రూపొందిం,ఇప జాబితా ఆధారంగా 33 శాతం మంది కోటీశ్వరులుగా ఉన్నారు.

వెంకట రమణే గౌడ

కర్ణాటక మండువ స్థానం నుంచి కాంగ్రెస్ నుంచి పోటీకి దిగారు. ఇతనికి రూ. 622 కోట్లకు పైగా ఆస్తులున్నాయి.

డి.కె సురేష్: కర్ణాటక ఉపముఖ్యమంత్రి డి.కె శివకుమార్ సోదరుడు డికె సురేష్. బెంగళూరు రూరల్ స్థానం నుంచి పోటీకి దిగారు. ఆయన ఆస్తులు 593 కోట్ల రూపాయలు. 2019 ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికలకు దాదాపు ఈయన ఆస్తులు 75 శాతం పెరిగాయి.

హేమమాలిని: ప్రముఖ బాలీవుడ్ నటి హేమామాలిని యుపి రాష్ట్రం మధుర సిట్టింగ్ ఎంపి. ఈమె ఈ స్థానం నుంచి రెండుసార్లు బిజెపి తరఫున గెలిచారు. ఇప్పుడు వరుసగా మూడోసారి బరిలో నిలిచారు. ఈమెకు రూ. 278 కోట్ల ఆస్తులు ఉన్నాయి. మధ్యప్రదేశ్‌లో హోషంగాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి సంజరుశర్మ రూ. 233 కోట్లు. కర్ణాటక స్టేట్ మాండ్యలో జెడిఎస్ ఛీఫ్ కుమారస్వామికి రూ. 217 కోట్లు. యూపీలో అమ్రోహా బిజెపి అభ్యర్థి కన్వర్ సింగ్ తన్వర్ రూ. 215 కోట్ల ఆస్తులున్నాయి.

## ఎన్నికేదైనా జెండా సిరిసిల్లదే

**- పార్లమెంట్ ఎన్నికలకు ఆర్డర్లు.. ఫుల్**
**- నేత కార్మికులకు చేతినిండా పని**

– సిరిసిల్ల:దేశంలో ఎక్కడ ఎన్నికల జరిగినా అక్కడ సిరిసిల్ల జెండా ఎగరాల్సిందే. సిరిసిల్ల నేతన్నల నైపుణ్యాన్ని మెచ్చిన రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి రాజకీయ పార్టీలు తమ ప్రచార జెండాలు, కండువాలు, ఇతర వస్త్ర సామాగ్రి ఆర్డర్లను సిరిసిల్ల నేతన్నలకు ఇస్తున్నారు. ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న వేళ సిరిసిల్ల నేతన్నలకు మెండుగా ఉపాధి లభిస్తోంది. తెల్లని వస్త్రాన్ని ఉత్పత్తి చేసి దానిపై వివిధ పార్టీలకు చెందిన నాయకుల ఫొటోలు, గుర్తులు, పార్టీలకు సంబంధించిన కలర్స్‌తో పూర్తి స్థాయి జెండాలు, కండువాలు తయారవుతున్నాయి. తక్కువ ధరలకే ఎన్నికల ప్రచార సామాగ్రిని సరఫరా చేస్తూ జాతీయ స్థాయి పార్టీల చూపు సిరిసిల్ల వైపు చూసేలా చేస్తున్నారు నేతన్నలు. కార్మికులకు ఎలక్షన్ సందడితో చేతినిండా పని దొరుకుతోంది.

**తెలుగు రాష్ట్రాల ఆర్డర్లు..**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన రాజకీయ పార్టీల ఆర్డర్లు సిరిసిల్ల నేతన్నలకు ఇప్పటికే అందాయి. ఆ మేరకు కార్మికులు ఉత్పత్తి ప్రారంభించారు. పార్టీ జెండా తయారీకి మీటరున్నర వస్త్రం, కండువా తయారీకి మీటర్ వస్త్రాన్ని వాడుతున్నారు. వివిధ పార్టీలు ఆర్డర్‌లను బట్టి జెండాలను, కండువాలను తయారు చేస్తున్నారు. ఇప్పటికే అధికారపార్టీ కాంగ్రెస్ 5లక్షల మీటర్ల ఆర్డర్‌లను ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో శాసనసభ ఎన్నికలు జరుగుతుండటంతో అధికారపార్టీ అయినా వైసీపీ రూ.5లక్షల మీటర్ల ఆర్డర్ ఇచ్చింది. మిగతా రాజకీయ పార్టీలు కూడా ఆర్డర్లను ఇచ్చాయి. ప్రస్తుతానికి జెండాలు, కండువాలను తయారు చేస్తున్నారు. జెండాలు తయారు చేసే నేతన్నలు రూ.9 చొప్పున మీటరు వస్త్రాన్ని కొనుగోలు చేస్తారు. దీనికి ప్రింటింగ్ కోసం రూ.8 ఖర్చవుతుంది. ఒక జెండా తయారీకి రూ.17 ఖర్చవుతుంది. ఉత్పత్తిదారులు ఈ జెండాలను రూ.19నుంచి రూ.20 విక్రయిస్తున్నారు.

**నేత కార్మికులకు ఉపాధి..**

ప్రస్తుతం జెండాల ఉత్పత్తిలో సిరిసిల్లలో దాదాపు 1500మంది నేత కార్మికులు ఉపాధి పొందుతున్నారు. జెండా కట్ చేస్తే ఒక్కో జెండాకు 25పైసలు, కుట్టిస్తే 40పైసలు చొప్పున ఇస్తారు. జెండాల తయారీ కారా?నాలో జెండాలను కట్ చేస్తూ స్థానికులు, కుట్టు పని చేస్తూ కార్మికులు ఉపాధి పొందుతున్నారు. ఇంకా ఆర్డర్‌లు పెరిగితే ఈ ఉపాధి పెరుగనుంది. రాజకీయ పార్టీల తమ అభ్యర్థులను పూర్తిగా ప్రకటిస్తే మరిన్ని ఆర్డర్లు పెరుగుతాయిని ఉత్పత్తిదారులు చెబుతున్నారు.

రెండు రాష్ట్రాలకు సిరిసిల్ల నుంచే..

సిరిసిల్లలో తయారైన వివిధ పార్టీల జెండాలను రెండు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలకు సరఫరా చేస్తున్నారు. తెలంగాణలోని ఇతర జిల్లాలకు చెందిన ప్రింటింగ్ వ్యాపారస్తులు ఎంపీ అభ్యర్థుల ఆర్డర్‌లు, ఆంధ్రప్రదేశ్‌లోని ఎమ్మెల్యే అభ్యర్థుల ఆర్డర్లు తీసుకుని సిరిసిల్లలో ఇస్తుంటారు. నేరుగా అభ్యర్థులతోకాక మధ్యవర్తులతో కూడా కొన్ని ఆర్డర్లు లభిస్తాయి. ప్రధానంగా ఉమ్మడి రాష్ట్రంలో చూసుకుంటే ఒక్క సిరిసిల్లలోనే జెండాలు తయారవుతున్నాయి.

## పటాన్‌చెరు ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం



- బొగ్గు లారీని వెనుకనుంచి ఢకొట్టిన కారు
- కారులో మంటలు చెలరేగి.. ఒకరు సజీవ దహనం
- లారీకీ అంటుకున్న మంటలు..
- మంటలార్పిన అగ్నిమాపక సిబ్బంది

**-పటాన్‌చెరు**

ఆగి ఉన్న బొగ్గు లారీని వెనకనుంచి కారు ఢకొన్న ఘటనలో ఒకరు సజీవ దహనమైన సంఘటన ముత్తంగి రింగ్ రోడ్డుపై గురువారం తెల్లవారు జామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమీన్పూర్ మండలం బీరంగూ డకు చెందిన శిరీష్ (33) వ్యాపారం చేస్తుం టాడు. కాగా గురువారం ఉదయం ఐదున్నర గంటల సమయంలో వ్యాపా రం నిమిత్తం రింగ్ రోడ్డుపై నుంచి హైదరాబాద్‌కు ఎట్టికా కారులో బయలు దేరారు. కాగా, మండల శివారులోని ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్డుపై ఆగి ఉన్న బొగ్గు లారీని వెనకాల నుంచి కారు ఢకొట్టగా ఒక్కసారిగా కారులో మంటలు చెలరేగి కారు పూర్తిగా దగ్ధమై బొగ్గులారీకి సైతం మంటలు వ్యాపించాయి. దాంతో కారులో చిక్కుకుపోయిన శిరీష్ సజీవ దహనం అయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను పూర్తిగా ఆర్పి వేశారు. మృతున్ని పోస్టుమార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాద ఘటనతో ఓఆర్ఆర్‌పై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. మృతుని అన్న కార్తీక్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఇంటర్ ఫలితాలలో శ్రీ సాయి వాణి ఒకేషనల్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:


యం.ప్రవళిక-ఎంపిహెచ్.డబ్ల్యూ.మొదటి సంవత్సరం (467/500)
ఎస్.అర్జున్-ఎం.ఎల్.టి. మొదటి సంవత్సరం (448/500)
సి.హెచ్.స్రవంతి-ఎంపిహెచ్.డబ్ల్యూ. ద్వితీయ సంవత్సరం(892/1000)
జి.సాగర్-యం.ఎల్.టి ద్వితీయ సంవత్సరం (898/1000)

తెలంగాణ బోర్డు అఫ్ ఇంటర్మీడియట్ ప్రకటించిన ఫలితాలలో శ్రీ సాయి వాణి వొకేషనల్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు అత్యధిక స్థాయిలో ఉత్తీర్ణత తో పాటు ప్రతిభ కనబరిచారు.ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎంపిహెచ్.డబ్ల్యూ గ్రూప్ లో ఏం.ప్రవళిక 500 మార్కులకు గాను 467 మార్కులు,అలాగే ఎంఎల్టి గ్రూపులో యన్.అర్జున్ 500 మార్కులకు గాను 448 మార్కులు సాధించారు.ద్వితీయ సంవత్సరం లో ఏంఎల్టి గ్రూపులో జి.సాగర్ 1000 మార్కులకు గాను 898 మార్కులు,ఏంపీహెచ్ డబ్ల్యూ లో సిహెచ్ స్రవంతి 1000 మార్కులకు గాను 892 మార్కులు మండల స్థాయిలో టాపర్ గా నిలిచారు.అలాగే కాలేజీ లో 85 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ దూసరి నవీన్ కుమార్ తెలిపారు.జిల్లా మండల స్థాయిలో అత్యధిక మార్కులతో పాటు ఉత్తీర్ణత 85 శాతం పెరిగినందుకు కాలేజీ ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమం లో కాలేజీ సెక్రటరీ కె.రమేష్ ,ఇన్చార్జి ప్రిన్సిపాల్ కె.పర్శరాములు,కాలేజీ సిబ్బంది శశి కుమార్,సువర్ణ, సుష్మిత,షహసిని విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు తాగునీటి సమస్యను ఇబ్బందులు తలపెట్టవద్దు

**-మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్**
**హాజరైన ఎంపీడీవో సుమతి**

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి








వేసవి కాలంలో ముదురుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని నందిగామ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ప్రియాంక శివ శంకర్ గౌడ్ ప్రత్యేక అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గురువారం నందిగామ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో జరిగిన మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ఏ గ్రామంలోనైనా మిషన్ భగీరథ, మంచినీటి పైపులు పగిలిన, బోరు మోటర్లు పాడైపోయిన వెంటనే మరమ్మత్తులు చేపట్టి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. గతంలో సర్వసభ్య సమావేశానికి పూర్తిస్థాయిలో సర్పంచులు హాజరు కాకపోయే వారు కాదని, ప్రత్యేక అధికారుల పాలనలో అధికారులు పాల్గొనడం అభినందనీయమన్నారు.మండల కేంద్రంలో 8 వార్డు లో నీటి సమస్య పై కార్యచరణ నిర్వహించాలి. అదేవిధంగా నందిగామ మండల కేంద్రంలోని 8ఎనిమిదవ వార్డును పరిశీలించారు. వాడు లో ఉన్న పలు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురాగా అధికారులు స్పందిస్తూ మంచి నీటి సమస్య ప్రత్యేక కార్యచరణ చేపడుతున్నామని అధికారులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేశ్వర్, వైస్ ఎంపీపీ ఎం మంజుల, ఎంపీటీసీలు దేపల్లె కుమార్ గౌడ్, మల్లికార్జున్ రెడ్డి, కళమ్మ, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ఐకేపీ వరి కొనుగోలు కేంద్రం తనిఖీ



**జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్**

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వరిలో సరైన తేమ శాతం వున్న ధాన్యం మాత్రమే కొనుగోలు చేయాలి అని, తాలు ఇతరములు లేకుండా క్లీన్ చేసిన వడ్లను మాత్రమే చూసి తీసుకోవాలని అన్నారు.తూకం ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం మాత్రమే వుండాలని నిర్వాహకులకు సూచించారు. అలాగే వ్యవసాయ విస్తరణ అధికారులు కూడా టోకెన్ లు రాసే ముందు రైతులకు క్వాలిటీపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.తర్వాత జిల్లా వ్యవసాయ అధికారి మండలం లోని ఎరువుల షాప్ లను తనిఖీ చేసి విత్తనాలు, ఎరువులు రైతులకి అందుబాటులో వుంచి, నాణ్యత గల విత్తనాలను మాత్రమే అమ్మవలెనని తెలిపారు.లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.ఈ పర్యటనలో మండల వ్యవసాయ అధికారి వీరా స్వామి,వ్యవసాయ విస్తరణ అధికారి బాబు ఉన్నారు.

# సోషల్ మీడియాలో పోస్టులపై రామగుండము కమీషనరేట్ పోలీసుల నిఘా..






**రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే జైలుకే : పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపిఎస్.**

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / మంచిర్యాల్ నియోజకవర్గం

సామాజిక మాధ్యమాల్లో చట్టవ్యతిరేక పోస్టులు పెట్టేవారి పై ప్రత్యేక నిఘా పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవడం లో భాగంగా రామగుండము పోలీస్ కమీషనర్రేట్ లో సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్ పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) పోలీస్ అధికారులతో కలిసి ప్రారంబించడం జరిగింది.

ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ..... ట్విటర్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇతర సోషల్ మీడియా వేదికగా కొందరు వివిధ రాజకీయ నేతలను టార్గెట్‌గా చేసుకుని కొందరు, ఓ మతాన్ని లేదా మతానికి సంబంధించిన ప్రముఖుల్ని టార్గెట్‌గా చేసుకుని మరి కొందరు పోస్టులు పెడుతున్నారు. ఓ వర్గాన్ని కించపరుస్తూ పోస్ట్ చేసినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో పుకార్లు ప్రచారం చేసినా జైలుకు వెళ్లాల్సి ఉంటుందంటున్నారు. అలాంటి వారికి జైలు శిక్ష, జరిమానాతో పాటు కేసు తీవ్రతను బట్టి జీవిత ఖైదు పడే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా.. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేముందు, వచ్చిన పోస్టులను ఫార్వర్డ్ చేసేముందు అవి నిజమా కాదా అని ఒకసారి ఆలోచించుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. 24ఐ7 నిరంతరం సోషల్ మీడియా పోస్ట్ లపై నిరంతరం నిఘా ఉంటుంది. మత ఘర్షణల కలిగేలాగా, లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా, సోషల్ మీడియాలో మతాలను, కులాలను, ఒకరినొకరు కించపరుస్తూ గాని, లేనిపోని అబద్దపు పుకార్లను సృష్టించి ఎవరైనా సోషల్ మీడియా లో పోస్టులు పెడితే వారిపై సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా ఉంటుంది. కొందరు ఐపీ అడ్రసలు మార్చి ఏమార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. అలాంటి వారిని వదలిపెట్టం" అని సిపి హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకరమైన, చట్ట విరుద్ధమైన పోస్టులు పెట్టేవారి పై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం-2000 ప్రకారం చర్యలు తప్పవని సిపి గారు హెచ్చరించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎస్టి ట్రైబ్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ నాయక్



షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

షాద్ నగర్ నియోజకవర్గంలోని వెంకట్ రెడ్డి పల్లి గ్రామం పూసలం తండా బాధావత్ వారి వివాహ విందు వేడుకలు ఏ వన్ ఫంక్షన్ హాల్ షాద్ నగర్ లొ ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన ఎస్టి ట్రైబ్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ నాయక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నవ దంపతులు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో అదేవిధంగా ఆయురారోగ్యాలతో అన్యోన్యంగా వారి జీవితం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రమేష్ , లంబాడ నాయకుడు రాజు నాయక్ , కిషన్ , వంశీ , గణేష్ , కృష్ణ , శేఖర్ , సంజు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఆర్ఆర్ఆర్ జోష్..

-మంత్రులు తుమ్మల, పొంగులేటి, మాజీ ఎంపీ రేణుకా చౌదరి తో కలిసి నామినేషన్
- వందలాదిగా కదిలొచ్చిన కాంగ్రెస్ శ్రేణులు
- మద్దతు తెలిపిన వామపక్షాలు

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం



కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ( ఆర్ ఆర్ ఆర్ )నామినేషన్ సందర్భంగా ఖమ్మంలో గురువారం జోష్ నెలకొంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పార్లమెంట్ అభ్యర్థిగా ఖరారు అయ్యాక తొలిసారిగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తో కలిసి ఖమ్మం రాగా ఖమ్మం కాంగ్రెస్ శ్రేణుల నుంచి రఘురాం రెడ్డికి కోలాట నృత్యాలు, డప్పు వాయిద్యాల నడుమ ఘన స్వాగతం లభించింది.

కాల్వొడ్డు నుంచి కలెక్టరేట్ కు ఆటో, బైకులతో ప్రదర్శన..

నగరంలోని కాల్వొడ్డు నయాబజార్ కళాశాల నుంచి కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రఘు రాం రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరి, కాంగ్రెస్ శాసన సభ్యులు, కొత్తగూడెం సీ పీ ఐ ఎమ్మెల్యే సాంబశివరావు , సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ , పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గ ప్రసాద్ తో కలిసి తో కలిసి కొత్త కలెక్టరేట్ వరకు ర్యాలీ గా వచ్చారు. ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లలో వందలాదిగా తరలి వచ్చారు. అనంతరం కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ కు నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ , జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు , కాంగ్రెస్ నగర అధ్యక్షుడు జావేద్ , మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, మువ్వా విజయ బాబు, తుళ్ళూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలింత మృతి...

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి )



ఏప్రిల్ 25 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని ఎంసిహెచ్ ఆసుపత్రిలో వైద్యం వికటించడంతో బానోత్. చంద్ర (27) బాలింత మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ప్రసవం కోసం వచ్చిన మహిళ ప్రాణాలు కోల్పోయిందనీ బంధువులు ఆరోపిస్తున్నారు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం టాక్య తండా గ్రామానికి చెందిన బానోత్ చంద్ర(27) మొదటి కాన్పు ప్రసవం కోసం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మాత శిశు కేంద్ర ఆస్పత్రిలో బుధవారం ఉదయం చేరింది. వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం రాత్రి సుమారు 11 గంటలకు సాధారణ ప్రసవం చేశారు. ప్రసవం అనంతరం బాలింతకు రక్తస్రావం ఆగకపోవడంతో ఆపరేషన్ చేసి గర్భసంచిని తొలగించారు. అప్పటికే రక్త స్రావం అధికంగా జరగడంతో కార్డియాక్ అరెస్టు అయి గురువారం ఉదయం సుమారు నాలుగు గంటల ప్రాంతంలో చంద్ర మృతి చెందిందని వైద్యులు తెలుపుతున్నారు. బంధువులు మాత్రం ఇది వైద్యుల నిర్లక్ష్యమేనని ఆరోపిస్తున్నారు. అయితే మాత శిశు కేంద్రంలో వైద్యులుగా విధులు నిర్వహిస్తున్న గైనకాలజిస్ట్ డాక్టర్లకు సొంత ప్రైవేట్ ఆసుపత్రిలు ఉండడంతో ఇక్కడ వైద్యంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఎక్కువ దృష్టి తమ సొంత ఆసుపత్రులపైన కేటాయించడంతో ఇక్కడి రోగులకు సరైన వైద్యం అందించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అందుకే ఎంసిహెచ్ ఆసుపత్రిలో వరుస బాలింత మరణాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు

# బలరాం నాయక్ ను భారీ మెజారిటీతో గెల్పించాలి

**-రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం**
**-మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాచలం నియోజకవర్గ దుమ్ముగూడెం మండలంఏర్పాటు చేసిన నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు మరియు మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అటవీ శాఖ మంత్రి వర్యులు పోదెం వీరయ్య,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,దుర్గ ప్రసాద్,చింతిరియాల రవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా వ్యాప్తిని అరికట్టాలి

**-కుల్కచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ మలేరియా దినోత్సవం**
**-వైద్యాధికారులు వాజిహుద్దీన్,మాధురి**

**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారులు వాజిహుద్దీన్,మాధురి ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం వేడుకలు నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణంగా మలేరియా వ్యాప్తి దోమకాటు వలన జరుగుతుందని అన్నారు.ఏనాఫిలిస్ అనే ఆడదోమ కుట్టడం వలన మలేరియా జ్వరం వస్తుంది.కాబట్టి దోమలను అదుపు చేయడం దోమలు మనల్ని కుట్టకుండా చూసుకోవడం,దోమకాటుకు గురైనప్పుడు సరైన మందులు తీసుకోవడం,దోమతెర వాడటం ద్వారా

దోమలను అదుపు చేయడం,పొడుగు చేతులున్న చొక్కాలు ధరించాలని సూచించారు.దోమలు మురుగు నీటిలో లేదా చెత్తలో గుడ్లు పెడతాయి కాబట్టి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఎక్కడైనా మురుగునీరు బహిరంగంగా కనిపిస్తే దానిమీద కిరోసిన్ పొరల చల్లాలి. ఇలా చేయడం వలన గుడ్లను దోమలుగా ఎదగాకుండా చేస్తుంది.మలేరియా పీడిత ప్రాంతాల్లో నివసించేవారు ప్రోఫైలాక్సెస్ అనే మందును మలేరియా




రాకుండా వాడవచ్చు.ఈకార్యక్రమంలో సిహెచ్వో చంద్ర ప్రకాష్,పల్లె దవాఖాన డాక్టర్ ప్రశాంతి, సూపర్వైజర్స్ యాదమ్మ, విజయలక్ష్మి, స్టాఫ్ నర్స్ సాజన్, వెంకటమ్మ,రత్నమ్మ,సుజాత, జంగమ్మ,గౌరి,మంగమ్మ,సుజాత, భారతమ్మ,జ్యోతి,శ్రీలత,లింగమ్మ పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

## ఐకమత్యం చూపిన ఉపాధి హామీ కూలీలు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి

రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన కొంతం లావణ్య (34) అనే మహిళ ఇటీవల క్యాన్సర్ బారిన పడి మరణించగా వారి కుటుంబం ఆర్థిక కష్టాలతో బాధపడుతూ దాతల సహాయం కోసం వేచి చూస్తుంది.మృతురాలు గతంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు పొంది కొన్ని రోజులుగా పనిచేసి క్యాన్సర్ బారిన పడి మంచానికే పరిమితమై దుర్భర జీవనాన్ని సాగిస్తూ కుటుంబాన్ని పోషించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో వ్యాధి తీవ్రతరమై ఇటీవలే మరణించడంతో ఆ కుటుంబం దిక్కు తోచని స్థితిలో కన్నీరు మున్నీరుగా విలపిస్తుంది. ఆ కుటుంబ విషయాన్ని తెలుసుకున్న గ్రామానికి చెందిన తోటి ఉపాధిహామీ కూలీలు ఏకమై తలో కొంత జమ చేసిన రూ. 7500/-లను పని ప్రదేశం వద్ద మృతురాలి భర్త కొంతం రాములు కు గురువారం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా కూలీలు మాట్లాడుతూ రెక్కాడితే కాని డొక్కనిండని కడు పేదరిక కుటుంబాన్ని ఇంకా దాతలు



ముందుకు వచ్చి ఆదుకోని చేయూత నివ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.మృతురాలకు కూతురు కుమారుడు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు,ఫీల్డ్ అసిస్టెంట్, మెట్లు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కు రాజీనామా కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రాహుల్ గాంధీ ప్రధాని కావడం కాయం బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెల్పపించాలి

బలరాం నాయక్ మా సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నేడు అలంకాని పేట గ్రామంలో సుమారు 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో చేరారు , రెడ్లవాడ సొసైటీ డైరెక్టర్లు, కోరుకొండ మల్లయ్య ,మాదా సుధాకర్ , బత్తిని ఎలేందర్, మంగిశెట్టి రాజేశ్వర్, చీకటి వెంకన్న, సొల్లోటి లక్ష్మయ్య, తోట వెంకన్న, రాగిరి కుమారస్వామి ,మాసం యాక సాయిలు, మైల సమ్మయ్య ,ఈద శ్రీను, కోరుకొండ యాకయ్య , వడ్డేపల్లి వెంకన్న, సుధాకర్, కుంభ మురళి, సుధాకర్ ,మొగిలి, రమేష్, సతీష్ ,తాత శ్రీనివాస్, కర్పూరపు యాదగిరి ,మహిళా యాకయ్య ,గడిశెట్టి సమ్మయ్య, గంగిశెట్టి జంపయ్య, మాదాసు వెంకటేశ్వర్లు, సముద్రాల రాహుల్, సముద్రాల శంకర్ ,కొమ్ము సమ్మయ్య, చీకటి సమ్మయ్య, మార్త నరసయ్య ,వీరితోపాటు 100 మంది కుటుంబాలు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సహనంగా ఆహ్వానించారు అనంతరం

వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మన నర్సంపేట నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని అన్నారు కార్యక్రమంలో, పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్ ,మాజీ మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పర్వతమ్మ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు



పెండ్యాల హరిప్రసాద్ ,మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడియా తిరుమల్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్, రావుల మైపాల్ రెడ్డి, అలంకానిపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాంపల్లి శ్రావణ్, మాజీ సర్పంచ్ ఇదంపాక ప్రకాశం, సముద్రాల కనకయ్య ,ఎడ్ల కిష్టయ్య, గాజుల కృష్ణ, ఆకుల ఉప్పలయ్య, సముద్రాల మల్లయ్య ,మాజీ ఎంపీటీసీ మాదాస్ పద్మా రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు

# అమ్మ ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్/కాల్వశ్రీరాంపూర్

ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, 'ప్రభుత్వ పాఠశాలలో ప్రజలందరివి' అని కాల్వశ్రీరాంపూర్ ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. గురువారం ఎస్సీ కాలనీ ప్రభుత్వ అమ్మ ఆదర్శ పాఠశాలకు సంబంధించిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ప్రభుత్వదేశానుసారం 15 మంది మహిళా గ్రూపు తల్లులలతో హెచ్.ఎం. కన్వీనర్ గా, వివో అధ్యక్షురాలు చైర్ పర్సన్ గా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీని ఇటీవల ఏర్పాటు చేశారు. తదనంతరం పాఠశాలలో బాల బాలికల మరుగుదొడ్లు, మూత్రశాలల మరమ్మతులకు రూ.90 వేలు, పిల్లల తాగునీటి వసతి కోసం రూ.ఒక లక్ష నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది.



తొలి విడతగా పనులు ప్రారంభించేందుకుగాను రూ.25 వేలు పాఠశాల ఖాతాలో జమ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఆధ్వర్యంలో ఏపీఎం, తన సిబ్బందితో కలిసి పాఠశాల ఆవరణలో కొబ్బరికాయ కొట్టి, పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ సకల సౌకర్యాలతో వచ్చే విద్యా సంవత్సరానికి గాను పాఠశాలను అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నామని, 20 ఏళ్ల విశేష బోధనానుభవం కలిగిన మెరికల్లాంటి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో విద్యాబోధన చేస్తున్నామన్నారు. స్వేచ్ఛాపూరిత వాతావరణంలో కృత్యాధార విద్యా బోధనతో పాటు ఆటపాటలతో ఒత్తిడి లేని గుణాత్మక విద్యను పిల్లలకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే పిల్లలకు చదువుతోపాటు ఆటలు, పాటలు, యోగా, నృత్యం, చేతిరాత, చిత్రలేఖనంలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. సైన్సు నమూనాల తయారీ, ప్రయోగాలు చేయించడం, క్షేత్ర పర్యటనలు చేయిస్తూ పిల్లల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. పాఠశాలలో చదివే పిల్లలకు నవోదయ, సైనిక స్కూల్, గురుకుల, ఆదర్శ పాఠశాలల ప్రవేశ పరీక్ష కోసం ప్రత్యేక శిక్షణను ఇస్తున్నామని, ప్రాథమిక స్థాయి నుంచే వారిని పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నట్లు ఈర్ల సమ్మయ్య తెలియజేశారు. అంతేకాకుండా పాఠశాలలో చదివే పిల్లలకు ఉచితంగా రెండు జతల స్కూల్ డ్రెస్సులు, పాఠ్యపుస్తకాలు, ఇతర విద్యా సామాగ్రిని అందజేస్తున్నామని, సీఎం బ్రేక్ ఫాస్ట్, రాగిజావ, మధ్యాహ్న భోజనం ద్వారా పాఠశాల పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆరుగాలం కష్టపడి సంపాదించిన డబ్బును వృధా చేసుకోకుండా తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించి ఉచిత నాణ్యమైన విద్యతోపాటు ప్రభుత్వం అందజేసే ఉచిత సకల విద్యా సౌకర్యాలను పొందాలని ఈర్ల సమ్మయ్య కోరారు. కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ ఓరుగంటి శ్రీజ, ఏపిఎం కనకయ్య, ఐకెపి సిబ్బంది శారద, వాణి తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల లో భారీ అగ్ని ప్రమాదం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / మంచిర్యాల్ నియోజకవర్గం

మంచిర్యాల జిల్లా కేంద్రం లోని 9%శ% ఫుట్ వేర్ దుకాణం లో గురువారం తెల్లవారు జామున భారీ అగ్ని ప్రమాదం జరిగింది. పట్టణం లోని మార్కెట్ ఏరియాలో ఉన్న చెప్పుల దుకాణం లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. దీంతో ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలు ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.40 లక్షల ఆస్తి నష్టం జరిగినట్టు షాపు యజమానులు తెలిపారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం. సందర్బంగా మలేరియా నిర్మూలన కార్యక్రమం






ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం - సత్య నారాయణ పురం నందు ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మలేరియా జ్వరాల పై అవగాహనా కల్పిస్తూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నీటి నిల్వలు లేకుండా,నీటి నిల్వలలో దోమలు పెరగకుండా

వారంలో రెండు రోజులుమంగళ వారం, శుక్ర వారం డ్రై డే నిర్వహించడం చేయాలని డా. దివ్య నయన సూచించారు.మరింత సమాన మైన ప్రపంచం కోసం మలేరియా పై పోరాటాన్ని వేగవంతం చేయడండబ్ల్యూహెచ్ఓ పిలుపు మేరకు 2030 సంవత్సరం

నాటికి మలేరియా నిర్మూలనకు కలిసి పనిచేయాలి.అని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో డి.పి.ఎం.ఓ సత్యనారాయణ,పి.హెచ్.ఎన్, పద్మావతి,హెచ్.ఈ.ఓ, బాబురావు, వైద్య సిబ్బంది,ఆశాలు పాల్గొన్నారు.

## గాయాల పాలైన వ్యక్తిని పరామర్శించిన ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్



**మరియు బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రవికుమార్**

ప్రజా గొంతుక ప్రతినిధి /షేక్ షాకీర్ /నల్లగొండ

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి లో ఇటీవల జరిగిన కార్ యాక్సిడెంట్ లో గాయాల పాలైన పుల్లెంల రవి గౌడ్ ని పరామర్శించిన ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ మరియు డాక్టర్ రవికుమార్ నాయక్,భువనగిరి పార్లమెంట్ గెలుపే లక్ష్యంగా ఎంపీ అభ్యర్థి

డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గెలుపే లక్ష్యంగా నార్కెట్ పల్లి పట్టణ కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రమాదవశాత్తు నామినేషన్ ర్యాలీలో కార్ యాక్సిడెంట్ గురైన పుల్లెంల రాము గౌడ్ ని పరామర్శించిన ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నకరికల్ ప్రబారి డాక్టర్ రవికుమార్ నాయక్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులుమరియు అసెంబ్లీ కన్వీనర్ మహిళా నరసింహ మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్బంగా అవగాహనా కల్పిస్తున్న



**-ఎం ఎల్ ఎచ్ పి డాక్టర్ రాజ్ కుమార్**

**పెద్దవంగర ఏప్రిల్ 25(ప్రజా గొంతుక న్యూస్)**

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పెద్దవంగర మండలం వడ్డేకొతపెల్లి గ్రామం లో గ్రామ ప్రజలకు మలేరియా వ్యాధి నివారణకు ఎలాంటి నిబంధనలు పాటించాలో డాక్టర్ రాజకుమార్ తెలియజేసారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటిలో మురికి కాలువలు కానీ మురికి గుంతలు ఉండకుండా చూసుకోవాలని దోమలు పుట్టకుండా ఎప్పుడికి అప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు ఉండకూడదనిత అన్నారు గ్రామం లో ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వెంటనే ఆయుష్మాన్ భారత్ సెంటర్ కి వచ్చి ఆరోగ్యం కాపాడుకోవాలని తెలియచేసినారు.ఈ కార్యక్రమం లో ఎ ఎన్ ఎం బూబా,ఆశ వర్కర్స్ రజిత,హేమలత,సోంబాబు,శ్రీరామ్ నవీన్ గుమ్మడివెల్లి వెంకటేశ్వర్లు,మురళి పాల్గొన్నారు.

## అవయవ దానం చేసి ఆదర్శంగా నిలిచిన మృతురాలి కుటుంబీకులు.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్



రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన బుర్ర రమాదేవి తన భర్త కొమురయ్య తో కలిసి ఏప్రిల్ 18 న పొలం పనులకై బైక్ పైన వెళ్తుండగా, మార్గమధ్యలో బైక్ పై నుండి పడి తలకు పెద్ద గాయం కావడంతో హైదరాబాదులోని యశోద ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో ఐదు రోజుల చికిత్స అనంతరం బ్రెయిన్ డెడ్ కావడంతో జీవన్ దాన్ ఆర్గాన్ డోనార్ సంస్థ మృతురాలి కుటుంబీకులను సంప్రదించగా, అవయవ దానం చేసి ఆదర్శంగా నిలిచినందుకు మృతురాలి కుటుంబీకులను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబీకులు మాట్లాడుతూ, అవయవ దానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే కాకుండా, సృష్టిలో భౌతికంగా మనం లేకపోయినా బ్రతికి ఉన్నట్లేనని అన్నారు. మృతురాలి కుటుంబీకులు శోకసంద్రంలో మునిగి ఉన్నప్పటికీ, అవయవదానానికి అంగీకరించినందుకు జీవన్ దాన్ ఆర్గాన్ డోనార్ సంస్థ వారు మృతురాలి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వాహనాల తనిఖీలు...



వేమనపల్లి ఏప్రిల్.25 (ప్రజా గొంతుక):-

వేమనపల్లి మండలంలోని, నీల్వాయి ప్రధాన రహదారి మంగనపల్లి క్రాస్ రోడ్ వద్ద ఎస్.ఐ శ్యామ్ పటేల్ బుధవారం వాహనాలు తనిఖీ చేపట్టారు. ఎన్నికల నేపథ్యంలో వాహనాల్లో తీసుకెళ్లే సరుకులను పరిశీలించారు. ఓటర్లను ప్రోలోల పెట్టేందుకు ఏమైనా ఉచిత వస్తువులు, నగదు సరఫరా చేస్తున్నారా అని ఆరా తీశారు. అపరిచిత అనుమానిత వ్యక్తులు వాహనాలలో ఎక్కించుకోకూడదని సూచించారు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే 100 డైల్ మరియు స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన.. విద్యార్థినిలు







వేమనపల్లి ఏప్రిల్.25 (ప్రజా గొంతుక):-

వెనుకబడిన మండలం విద్యలో దూసుకుపోతున్న విద్యార్థినిలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన ఇంటర్ ఫలితాల్లో వేమనపల్లి మండలంలోని, నాగారం గ్రామానికి చెందిన సైదల పల్లవి బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 974 మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. హైదరాబాద్ లోని గౌలిదొడ్డి సీఓఈ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతుంది. మారుమూల గ్రామం చామనపల్లి(బద్దెంపల్లి)గ్రామానికి చెందిన, దుర్గం ఇందు మంచిర్యాలలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్సియల్ జూనియర్ కళాశాలలో బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 967 మార్కులు సాధించింది. అలాగే అదే కళాశాలలో చదువుతున్న ముల్కలపేట గ్రామానికి చెందిన అశ్విని ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను 986 మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. మండల కేంద్రానికి చెందిన ఘనపురం కృష్ణ సాయి ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 955మార్కులు సాధించారు. ఇందు తల్లితండ్రి దుర్గం తిరుపతి కృష్ణవేణి పెద కుటుంబం కావడంతో ఒకటో తరగతి నుండి బద్దంపల్లి వరకు చదువుకొని ఐదవ తరగతి నుండి మైనారిటీలో చదువుకొని చత్త చాటింది. అలాగే అశ్విని యొక్క తల్లిదండ్రులు కామేర వేంకటి రాజక్క వ్యవసాయ పనులు చేస్తూ చదివిస్తున్నారు. వీరి ఇరువురినీ తల్లిదండ్రులలో సహా గ్రామస్థులు అభినందించారు

## వివాహ రిసెప్షన్ మహోత్సవంలో పాల్గొన్న.నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

ప్రజా గొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్ /నాగార్జునసాగర్ నియోజకవర్గం





నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గం. తిరుమలగిరి(సాగర్), గర్కనెట్ తండాలో.తండా వాస్తవ్యులు. సపావత్ స్వామి కుమారుడు సేవా నాయక్ – మల్లీశ్వరి వివాహ రిసెప్షన్ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన.నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డిఎమ్మెల్సీ తో పాటుమాజీ యం.పి.పి అల్లి పెద్ది రాజు యాదవ్,మాజీ మండల అధ్యక్షులు బి.వి రమణ రాజు,బోయగూడెం తాజా మాజీ సర్పంచ్ నెమలి కృష్ణారెడ్డి,కొత్తపల్లి పి.ఏ.సి.యస్ డైరెక్టర్ దేశ బాలు నాయక్,సీనియర్ నాయకులు నాగేండ్ల వెంకటరెడ్డి,మాజీ ఉప సర్పంచ్ కిషోర్ నాయక్,యం.సి.కె.ఆర్ యువసేన నాయకులు రవీంద్ర చారి, సీకేయూత్ అధ్యక్షులు బండి రమేష్,షేక్ నహీం పాష,పోలేపల్లి మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

తొర్రూర్ ఏప్రిల్ 25(ప్రజా గొంతుక )

తొర్రురు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దవంగర మండలం వడ్డేకోతపల్లి గ్రామానికి చెందిన ముత్తినేని రమాదేవి శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, తంగలపల్లి మల్లికార్జున చారి రైతు సమన్వయ కమిటీ చైర్మన్ వారితో పాటు 25 మంది బిఆర్ఎస్ పార్టీకి రాజినామాచేసి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ప్రవీణ్ రావు,సీనియర్ నాయకులు నెహ్రూ నాయక్, పిఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,మండల అధ్యక్షుడుముద్దసాని సురేష్,ఉపాధ్యక్షుడు మురళి, ముఖ్యనాయకులు,మాజీ సర్పంచ్ లు,యూత్ నాయకులు,సోషల్ మీడియా కోర్డినేటర్స్ ,ముఖ్య నాయకులు,ఇతర నాయకులు,



కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

/అలుగుబెల్లి నర్సిరెడ్డి ఉపాధ్యాయ ఎం ఎల్ సి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి ప్రభ్యుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఆలుగుబెల్లి నర్సి రెడ్డి అన్నారు.గురువారం రోజున విశాలభారతి పాఠశాలలో దొనూరి.బుచ్చిరెడ్డి అధ్యక్షతన కందులమల్లారెడ్డి,ఉద్యోగ విరమణ అభినందన సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉపాధ్యాయ ఎం ఎల్ సి అలుగుబెల్లినర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు తగ్గిపోయి మనుగడ ప్రశ్నార్థకంగా మారిన పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవలసిన బాధ్యత అందరిపైనా ఉన్నదని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలలోనే విద్యార్దులకు సరైన విద్య అందుతుందని అన్నారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ళ విఠలాచార్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా మహోన్నతమైనది ఉపాధ్యాయులగా మల్లారెడ్డి ఎంతో మందివిద్యార్దులను తీర్చి దిద్దారని వారి కృషి అభినందనీయమని అన్నారు టీఎస్యుటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావరవి మాట్లాడుతూ ఉపాధ్యాయ టెట్ అర్హతపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలని వేసవి సెలవుల్లో బదిలీలు ప్రమోషన్స్ చేపట్టాలని సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో టీఎస్యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యం రాజశేఖర్ రెడ్డి యాదాద్రి



జిల్లా అధ్యక్షు,ప్రధాన కార్యదర్సులు మిర్యాల దామోదర్,మెతుకు సైదులు నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్లసైదులు,రాష్ట్ర కమిటీ సభ్యులు ముక్కేర్ల యాదయ్య,జిల్లా కార్యదర్శులు బిముత్యాలు,కేరవి కుమార్,వలిగొండ మండల శాఖ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు కే సైదారెడ్డి పీమహేశ్,ఉపాధ్యాయులు,బంధువులు మిత్రులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ దవాఖానపై జిల్లా కలెక్టర్,జిల్లా వైద్య అధికారులకు ఫిర్యాదు

ప్రజాగొంతుక ప్రతినిధి/జమ్మికుంట

జమ్మికుంట పట్టణంలోని, ఓ ప్రైవేటు హాస్పటల్ లో తనకు జరిగిన అన్యాయం గురించి హాస్పటల్ యాజమాన్యంపై జమ్మికుంట పట్టణానికి చెందిన లావణ్య భర్త రచ్చ రవికృష్ణ జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి (డి.ఎం.హెచ్.ఓ) లకు ఫిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళితే పేషెంట్ ప్రెగ్నెన్సి పరిక్షకు వెళ్ళగా థైరాయిడ్ మరియు ఇతర టెస్టుల కోసం రక్తం షాంపిల్స్ ఇవ్వడం జరిగింది.ఒక వారం రోజుల తరువాత రిపోర్ట్స్ వస్తాయని తెలిపారు.ఈ నెల 6వ తారీకు రోజున రక్త నమూనాలు తీసుకున్నారు.వారం తరువాత హాస్పటల్ కు వెళ్ళి వైద్య సిబ్బందిని రిపోర్ట్స్ అడుగగా ఇంకా రాలేదని నిర్లక్ష్య సమాదానం చెప్పారు.ఇలా రోజు వెళ్లి అడుగగ ఇంకా రిపోర్ట్స్ రాలేదని చెప్పారు.ఈ నెల 24 బుధవారం రోజున హాస్పటల్ కు వెళ్ళి హాస్పటల్ సిబ్బందిని రిపోర్ట్స్ గురించి ఎందుకు ఇలా తిప్పించుకుంటున్నారని అడగగా మీ రక్త నమూనాలు(షాంపిల్)మిస్ అయ్యాయని మళ్లి రక్త నమూనాలు ఇవ్వాలని మళ్ళీ టెస్టులకు పంపిస్తామని నిర్లక్యంగా వ్యవహరిస్తూ తమపై దురుసుగా ప్రవర్తించారు.పేద ప్రజలను టెస్టుల పేరుతో దోచుకుంటున్న మమత హాస్పటల్ పై చట్ట పరమైన చర్యలు తీసుకొని తనకు జరిగిన

అన్యాయానికి,న్యాయం చేయాలని బాధిత దంపతులు గురువారం రోజున జిల్లా కలెక్టర్,వైద్య అధికారికి ఫిర్యాదు చేశారు



# అంగన్వాడి కేంద్రాలలో ఘనంగా అన్యువల్ డే సెలబ్రేషన్స్

విద్యకు తొలి మెట్టు అంగన్వాడి కేంద్రాలు

ఐసిడిఎస్ సీడీపీఓ నాగమణి వెల్లడి.

సూపర్వైజర్ జోష్ణ, రేవతి

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**

చిన్నారులకు విద్యను అందించే తొలిమెట్టు అంగన్వాడి సెంటర్ల నుండే మొదలవుతుందని, అలాంటి అంగన్వాడి సెంటర్లను చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ అధికారి నాగమణి అన్నారు. కొందుర్గు మండలం శ్రీరంగాపూర్, సోమరంపహాడ్, మహాదేవ్ పూర్ అంగన్వాడి కేంద్రలలో అన్యువల్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమాన్ని చేపట్టారు.అలాగే బైరంపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఐసిడిఎస్ సిడిపిఓ నాగమణి తనిఖీ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సీడీపీఓ నాగమణి, సూపర్వైజర్స్ జోష్ణ, రేవతి హాజరై తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ 3 సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. ఐదు సంవత్సరాల వరకు పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో ఆట పాటల ద్వారా పోషక విలువలతో కూడిన ఆహారంతో పాటు విద్యను అందించటం జరుగుతుందన్నారు.అంగన్వాడీ కేంద్రాలలో కూడా ప్రీ స్కూల్ పిల్లల యొక్క సిలబస్ బుక్స్ డిపార్ట్మెంట్ వారు అందించడం జరిగిందని 3౦ పిల్లలకు ఎల్కేజీ బుక్స్ మరియు 4౦ పిల్లలకు యూకేజీ బుక్స్ పంపిణీ చేశారు. గ్రాడ్యుకేషన్ పత్రాలను కూడా పంపిణీ చేయడం జరిగింది.అనంతరం ఆరో యేటలో పిల్లలను అంగన్వాడీ టీచర్లు ప్రాథమిక పాఠశాలలో విధిగా జాయిన్ చేయాలని చెప్పారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని వీడి ప్రాథమిక పాఠశాలలో చేరే పిల్లలకు వీడ్కోలు కార్యక్రమం చేపట్టారు. బాలింతలకు పోషక విలువలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వినోద, లలితమ్మ, ఆయా నర్సమ్మ, అంజమ్మ, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## సలేశ్వరం జాతరలో మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ రాందాస్..

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

సలేశ్వరం జాతరలో అచ్చంపేట సర్కిల్ పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రామావత్ రాందాస్ నాయక్ మానవత్వం చాటుకున్నాడు. సలేశ్వరం జాతర ముగింపు సందర్భంగా.. నాగర్ కర్నూల్కు చెందిన 75 నుంచి 80 సంవత్సరాలు గల వృద్ధురాలు నడవలేని పరిస్థితులలో అవస్థలు పడడం చూసిన కానిస్టేబుల్ రాందాస్ నాయక్ చలించిపోయాడు.తన ఉన్నతాధికారి అయిన అచ్చంపేట సీఐ రవీందర్ అనుమతితో ఆవృద్ధ మహిళను సలేశ్వరం జాతరలోని గుండం నుండి పైకి తన భుజాలపై మూసుకుంటూ వచ్చి నాగర్ కర్నూల్ కు పంపించడం జరిగింది. మానవత్వం, సేవాభావంతో వృద్ధురాలిని గుండం నుండి పైకి భుజాలపై మూసుకుంటూ వచ్చి.. నాగర్ కర్నూల్ పంపించడం ప్రజలు, ఉన్నతాధికారులను కానిస్టేబుల్ రాందాస్ కొనియాడారు.



# కేసీఆర్ కు నాలెడ్జ్ లేదు

## -కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

కేసీఆర్ కి నాలెడ్జ్ ఉంది అనుకున్న.. ఏం మాట్లాడిండో.. ఎందుకు మాట్లాడిండో అర్థం కాలేదని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ అన్నారు. కేసీఆర్ కి మెంటల్లి బ్యాలెన్స్ లేదన్నారు. బిడ్డ జైల్లో ఉంటే.. ఏ తండ్రి పరిస్థితి అయినా మెంటల్ బ్యాలెన్స్ తప్పుతదన్నారు. కేసీఆర్ నిమ్స్ లో దొంగ దీక్ష చేశారని విమర్శించారు. ఇప్పుడు విద్యుత్ గురించి మాట్లాడుతున్నారని.. కేసీఆర్ హయాంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సబ్ స్టేషన్ కి వెళ్లి లాక్ షీట్ చూస్తే 8 నుండి 9 గంటల విద్యుత్ వచ్చినట్టు రికార్డు లో ఉందన్నారు. సబ్ స్టేషన్ ఉద్యోగిని కేసీఆర్ సస్పెండ్ చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ కి 8 నుండి12 సీట్లలో డిపాజిట్ కూడా రాదని జోష్యం చెప్పారు. మెదక్ లో జనం లేక హోటల్ దగ్గర గంట సేపు ఆగిండన్నారు. 10 ఏళ్లు సీఎం చేసిన వ్యక్తి సభ పెడితే 2 వేల మంది కూడా రాలేదని విమర్శించారు. నీ బిడ్డ కడిగిన ముత్యం లాగా వస్తదంటివి.. ముత్యం అయితే ఇంట్లో పెట్టుకో.. బంగారం అయితే ఇంట్లో దాచుకోమని వ్యాఖ్యానించారు. లిక్కర్ కేసులో కవిత మూలంగా తెలంగాణ పరువు పోయిందన్నారు. బిడ్డా, కొడుకుని జాగ్రత్తగా చూసుకోమని తెలిపారు. కాంగ్రెస్ ఆనవాళ్ళు లేకుండా చేయాలని చూసే వాడు.. మూడో



సారి కేసీఆర్ గెలిస్తే.. పోలవరం దగ్గర మల్లో లిఫ్ట్ ఇరిగేషన్ కడతా అనే వాడు.. ఎమ్మెల్సీకి ఇన్ని రోజులైనా బెయిల్ రాదా అంటున్నాడని విమర్శించారు. ఎమ్మెల్సీ అయితే ఏంటి, సీఎం అయితే ఏంటి చట్టం ముందు అంతా ఒక్కటే అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన.నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ నాగార్జునసాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గంసి.యం.ఆర్ పంక్షన్ హాల్ తుమ్మడం నందు.నిడమనూరు మండలం,వెనిగండ్ల ఎంపీటీసీ ప్రమీల వెంకన్న యొక్క సోదరుడు ...

నరేష్ - మేఘన యొక్క వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన.నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డిఎమ్మెల్సీ తో పాటు

నిడమనూరు మండల వైస్ ఎంపీపీ బైరెడ్డి వెంకటరెడ్డి,మండల యం.పి.టి.సిల ఫోరం అధ్యక్షులు పెదమాము యాదయ్య,వెంపాడు యం.పి.టి.సి చిలుముల సంతోష్,వల్లభాపురం యం.పి.టి.సి నన్నెబోయిన సైదమ్మా సత్యనారాయణ,మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు పోలే డేవిడ్,సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ అత్యవసర సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

గురువారం రోజున చౌటుప్పల్ మండల తెలుగుదేశం పార్టీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయనైనది.సమావేశంలో చౌటుప్పల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బడుగు లక్ష్మయ్యను ఏకగ్రీవంగా ఆమోదిస్తు తీర్మానం చేయనైనది.మరియు మండల ప్రధాన కార్యదర్శిగా వర్కల వెంకటేశంగౌడ్ ను నియమిస్తూ తిర్మణించనైనది.నూతనంగా ఎన్నికైన బడుగులక్ష్మయ్య,మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం మరియు కార్యకర్తలకు అందుబాటులో ఉండి పని చేస్తానని పార్టీ ఆదేశానుసారం పని చేస్తానని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మారగోనిఅశోక్ గౌడ్,ఉపాధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు నల్ల పర్వతాలుయాదవ్, యాటవెంకటేశం, పోలోజు గోవిందచారి,మండల అధికార ప్రతినిదులు పాశంరఘుపతి,నూనెవెంకటేశ్,కార్యనిర్వహక కార్యదర్శి తడక కొటేశ్వర్,నాయకులు ముత్యాల పాపిరెడ్డి,గోశిక పాండు,కార్యదర్శి గుర్రంనరసింహా,చిలువేరు రాజు,మున్సిపల్ నాయకులు సుంకరిజంగయ్యగౌడ్, బొమ్ముడిమల్లారెడ్డి,దేపనగేష్ భాలగొనివెంకటేశం,ప్రభాకర్, చీకూరినర్సింహా,దాచేపల్లి శ్రీమన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## మే 4న కేసీఆర్ రోడ్ షో నీ విజయవంతం చేద్దాం



### కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్. గురువారం చెన్నూరు.మాజీ శాసనసభ్యులు, బాల్క సుమన్ స్వగృహంలో మందమర్రి రూరల్.హార్బన్ జైపూర్ మండలం, క్యాతనపల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించినరు

ఈ సందర్భంగా పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన విధి విధానాలు, మే 4 వ తేదీన బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ గారి మంచిర్యాల రోడ్ షో విజయవంతం చేయుటకై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం.రానున్న ఎన్నికల్లో పెద్దపల్లి బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ని భారీ మెజారితో గెలిపించేలా నాయకులు అంతా సమన్వయంతో పని చేసేలా కృషి.చేయాలనిపిలుపునిచ్చారు.ఈ.కార్యక్రమంలో. బి ఆర్ ఎస్ టౌన్ ప్రైసెడెంట్. సుదర్శన్ గౌడ్ సీనియర్ నాయకులు డాక్టర్ రాజా రమేష్.నియోజవర్గంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్

- ముత్తంగి పీఈఎస్ కాలనీలో సమావేశం.

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఏప్రిల్ 25

కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధి ముత్తంగి పీఈఎస్ కాలనీలో బుధవారం రాత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.నాడు కాంగ్రెస్ హయాంలోనే ఇక్కడ కాలనీ ఏర్పాటు అయిందని తెలిపారు. ముఖ్యంగా స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ ఈ ప్రాంతానికి ఎన్నో పరిశ్రమలు, కంపెనీలను తీసుకొచ్చి ఉపాధి అవకాశాలను కల్పించిందని వివరించారు. ప్రస్తుతానికి కాలనీవాసులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నింటికీ పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, రుద్రారం మాజీ సర్పంచ్ వెంకన్న, లగ్దారం మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, అశోక్, గోపిగౌడ్,సందీప్, నాని, బ్యులా చర్చి ఫాదర్ రాజ్యలక్ష్మి, కాలనీవాసులు, యూత్ పాల్గొన్నారు. అనంతరం కాలనీవాసులు, యూత్ సభ్యులు ఎంపీ



అభ్యర్థి నీలం మధును శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## సింగరేణి ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్

ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి)



ఏప్రిల్ 25/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సింగరేణి వ్యాప్తముగా 11 ఏరియాలలో ప్రతీ ఏడాది నిర్వహించే సమ్మర్ క్యాంప్ లలో భాగముగా ఈ ఏడాది కూడా సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యం లో 2024-25 సంవత్సరంకు గాను 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు (బాలురు మరియు బాలికలకు) మరియు కొత్తగూడెం పరిసర ప్రాంతాల పిల్లలకు ఈ నెల 26 వ తారీఖు నుండి 2024 ఏప్రిల్ 26 శుక్రవారం నుండి మే నెల 20 సోమవారం వరకు అనుబవజ్ఞులైన శిక్షకులచే సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించబడునని ఆసక్తి కలిగిన సింగరేణి ఉద్యోగస్తుల పిల్లలు (బాలురు మరియు బాలికలు) శుక్రవారం ఉదయం 10.30 గంటల లోపు కొత్తగూడెం ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కు వారి యొక్క పేర్లను నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు తెలియజేయడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని , క్రీడలలో నైపుణ్యం సంపాధించి ఈ వేసవి సెలవులను సద్వినియోగ పరచుకోవలసినది గా కొరడమైనది.

# విద్యార్థులలో ప్రతిభను గుర్తించి రాణించేలా ప్రోత్సహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా గురువారం

జిల్లా అదనపు కలెక్టర్ .స్థానిక సంస్థలు బి.రాహుల్ గురువారం మంచిర్యాల పట్టణంలోని నారాయణ ఉన్నత పాఠశాలలో నిర్వహించి గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి వారి లక్ష్యాలను చేరుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థులు ఏకాగ్రత, పట్టుదల, ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, పాఠశాలకు, జిల్లాకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గమనిస్తూ ఉండాలని, వారి ఎలాంటి చెడు అలవాట్లకు గురి కాకుండా పర్యవేక్షిస్తూ సన్మార్గంలో ఉండే విధంగా చూడాలని తెలిపారు. అనంతరం చిన్నారులకు మెడల్స్ అందజేశారు. ఈ




సందర్భంగా చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎ.జి.ఎం. ఆనం చైతన్యరావు, ప్రిన్సిపల్ మామిడిశెట్టి కవిత, జోనల్ కో-ఆర్డినేటర్ శ్రావణి, పాఠశాల ప్రతినిధులు వెంకటస్వామి, సంతోష్కుమార్, రాజేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఏప్రిల్ 25

ఈ రోజు సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ లోని కొల్లూర్ గ్రామంలో వివిధ పార్టీ మహిళలు భారతీయ జనతా పార్టీ లో జాయిన్ అవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ అధ్యక్షుడు శంషాబాద్ రాజు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు రాజేందర్ మున్సిపల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ తిరుమలయ్యస్వామి 3వవార్షికోత్సవఉత్సవాన్నిఘనంగానిర్వహించినచాగాపురంగ్రామస్తులు





వెండికిరీటం,శంభుచక్రాలువితరణచేసినచాగాపురం,రామాపురంగ్రామస్తులు.

ప్రజా గొంతుక న్యూస్/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా అలంపురంనియోజకవర్గంఇటిక్యాలమండలంలోనిచాగాపురంగ్రామంలోశ్రీతిరుమలయ్యస్వామి నీ ప్రతిష్టించి (2) సంవత్సరంలు పూర్తయి (3) వ సంవత్సరములో అడుగుపెట్టిన,సందర్భంగాశ్రీతిరుమలయ్యస్వామివారికిపూజారిరుద్రయ్య, శ్రీకాంత్ స్వామీల ఆధ్వర్యంలోచాగాపురం, రామాపురం గ్రామస్తులు ఘనంగాపూజలు,అభిషేకం నిర్వహించారు.

ముందుగాశ్రీతిరుమలయ్యస్వామివారికిరామాపురంగ్రామవాస్తవ్యులైన పోతులపాడువెంకట్రాంరెడ్డి దంపతులు వితరణ చేసిన(52)తులాలవెండి కిరీటం మరియు శివ సాయిపెస్టిసైడ్స్,ప్రోప్రైటర్,కురువశేఖర్,దంపతులు వితరణ చేసిన (69. 850)వెండిశంకుచక్రాలనుశ్రీతిరుమలయ్యస్వామివారికిఅలంకరించినఅనంతరంగంగాప రాజతోమొదలుకొనిరూపతి,గౌరీపూజనవగ్రహారాధన,స్వస్తిపుణ్యాహవచనం,అష్టోత్తరశతనామావళి,మహానైవేద్యం,అక్షింతలపంపకంఅనంతరంపూజారులురుద్రయ్యశ్రీకాంతస్వామిమహామంగళ హారతినిర్వహించి భక్తులచే ఆత్మ ప్రదక్షిణ చేయించారు.

అనంతరం పూజారి శ్రీకాంతస్వామిఆధ్వర్యంలో బుడ్డారెడ్డిపల్లి వాసి మందులశేఖర్,దంపతులు,నరసింహులుదంపతులు,షావుకారి.రాముడు దంపతులు, కే.ఎస్. పెద్ద దేవన్న దంపతుల చే సుదర్శన హోమం నిర్వహించి,పూర్ణాహుతి అనంతరం పూజారులు రుద్రయ్య శ్రీకాంత్ చారి భక్తులకుతీర్థప్రసాదవితరణ చేశారు.

పై కార్యక్రమాలన్నియు అనంతరం దేవాలయ కమిటీవారిచేగ్రామస్తులకు పెద్ద ఎత్తునఅన్నదాన కార్యక్రమంఘనంగానిర్వహించారు.

## బొడిగం వెంకట్ రెడ్డికి పరామర్శ



ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

గత కొన్ని రోజుల క్రితం జనగామ జిల్లా రెడ్డి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బొడిగం వెంకటరెడ్డి నాన్న బొడిగం మల్లారెడ్డి స్వర్గస్తులైనారు కాబట్టి గురువారం రోజున వారి దశదినకర్మ సందర్భంగా పలువురు బొడిగం మల్లారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా రామచంద్రపురం ఎస్ఎంఎస్ మాజీ చైర్మన్ బొట్టు సుధాకర్, నర్రా మహేందర్ రెడ్డి, అంజయ్య, నీల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జాయ్ మెడికల్ షాప్ ప్రారంభించిన వైరా ఎస్ఐ భాగ్య రాజు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ మందా అశోక్

మండల పరిధిలోని ముసలిమడుగు గ్రామంలో జాయ్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ షాప్ ను వైరా ఎస్ఐ భాగ్యరాజు బుధవారం ప్రారంభించారు. గ్రామీణ వైద్యుడు విసనపల్లి కృష్ణ ముసలిమడుగు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ అండ్ జనరల్ స్టోర్, దాని ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఎస్ఐ భాగ్యరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విసనపల్లి కృష్ణ – గ్రేస్ దీన కుటుంబ సభ్యులు ఎస్ఐ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ భాగ్యరాజు మాట్లాడుతూ నాణ్యమైన మందులు ప్రజలకు అందించాలని, గ్రామంలో మంచిపేరు తెచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు వెంకటేశ్వర్లు, బాబురావు, శ్రీనివాసరావు, కరుణ, సరిత, నాగేంద్ర, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్



ప్రజా గొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్/ నాగార్జునసాగర్ నియోజకవర్గం

నల్గొండ జిల్లా :నాగార్జునసాగర్ నియోజక వర్గం.గరికనేట్ తండా

కొత్తపల్లి పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ స్వామి నాయక్ కుమారుడి రిసెప్షన్ వేడుకలకు నాగార్జునసాగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎడవెల్లి విజేందర్ రెడ్డి హాజరై అక్షింతలు చల్లి నూతన వధూవరులను ఆశీర్వదించుట జరిగినది

వీరితోపాటు పెద్దవూర మండల ఎంపిపి గౌరవ సలహాదారుడు చెన్ను సుందర్ రెడ్డి తో పాటు తది తరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన.....



బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం మాసాన్ పల్లి గ్రామంలో గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు దొంతి సత్యనారాయణ కుమారుని రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొన్నే గ్రామ మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్, సాల్వాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని వెంకట్, జంగిటీ కృష్ణ, రాజిరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అనిల్ ముదిరాజ్, వెంకట్ రామ్ రెడ్డీ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## భువనగిరికి భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్ శ్రేణులు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

భువనగిరిలో మాజి సిఎం కేసీఆర్ కార్నర్ మీటింగ్ కు భువనగిరికి పార్లమెంట్ వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిచ్చారు. కేసీఆర్ మిటింగ్ కు హాజరై ఎన్నికల ప్రచారాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. కళాకారులు పాడె పాతలతో బిఆర్ఎస్ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మనడలంనాయకులు ఎండి ఖలీల్ గుండెబోయినవెంకటేశ్ యాదవ్ పాటు డి నాగవరం గ్రామ బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, తోరుపునూరి బాల్ రాజ్గౌడ్,దోనూరిజంగారెడ్డి,సురుకంటి శ్రీనివాస్ రెడ్డి,బొమ్మ కిష్టయ్య, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా



వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె. మూర్తి,ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ ఆద్వర్యంలో వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జంగాలగుట్ట ఏరియాలో ఈరోజు సాయంకాలం సమయంలో 40 పోలీస్ సిబ్బంది తో రాత్రి 6 గంటల నుండి 8 గంటలు వరకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ స్థానిక ప్రజలతో మట్లాడుతు... ప్రజల రక్షణ గురించి ప్రజల లో భద్రతాభావం ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. పట్టణ,గ్రామంలో, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, నేర రహిత గ్రామలుగా చేయలనే జిల్లా ఎస్పీ ఉద్దేశ్యం తోనే ఈ యొక్క కార్యక్రమ%శీ% నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. అదేవిధంగా మాదక ద్రవ్యాలను, గంజాయి వంటి మత్తు పదార్థాలను, పేలుడు పదార్థాల కొరకు విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ , పరిధిలో ఎలాంటి పేపర్లు లేని, సరైన నంబర్ ప్లేట్స్ లేని 23 వాహనాలు సీజ్ చేయడం జరిగింది. అందులో 05 నంబర్ ప్లేట్ లేని వాహనాలు, 18 ఎలాంటి పత్రాలు లేని వాహనాలు అదేవిధంగా వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్, మైనార్లకు వాహనాలు ఇవ్వవద్దని, త్రిబుల్ రైడింగ్ వెళ్లవద్దని, మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు.ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపినారు. పాత వాహనాలు కొనేటప్పుడు వాటి యొక్క డాక్యుమెంట్స్ చెక్ చేసుకుని కొనాలని డాక్యుమెంట్స్ లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని అన్నారు. ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసుల కు ఫోన్ చేయాలని లేదా డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం పట్టడం తో పాటు ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపినారు.ఈ యొక్క కార్యక్రమా%శీ% తరుచుగా నిర్వహిస్తామని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు అయిన గాంజా, గుడుంబా రవాణా మరియు విక్రయాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాల సంఖ్య ఎక్కువైందని అదేవిధంగా ఈ మధ్యలో వెక్ అప్ ద్వారా ప్రజలు మోసపోతున్నారని అటువంటి ఆన్లైన్ ఇన్వెస్ట్మెంట్లు నమోదు అని, వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రతి ఒక్క కాలనీలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని డీఎస్పీ సూచించారు.ఈ యొక్క కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వర రావు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ నాగ భూషణ రావు వనపర్తి సర్కిల్ ఎస్సైలు , లు, హెడ్ కానిస్టేబుల్,కానిస్టేబుల్ , హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

## కేజీబీవీ కళాశాల విద్యార్థుల అత్యుత్తమ ఫలితాలు









ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో బోనకల్ కేజీబీవీ( కస్తూరిబా బాలికల విద్యాలయం మరియు జూనియర్ కళాశాల బోనకల్ ) విద్యార్థులు అత్యుత్తమఫలితాలు సాధించితమ ప్రతిభ కనబరిచారు. ఇంటర్ ఫలితాలలో సిఇసి మరియు ఎంపీహెచ్డబ్ల్యు ( ఒకేషనల్ ) విద్యార్థులు100% ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కమలావాహిని తెలియజేశారు. పి నాగలక్ష్మి 964/1000.ఎం పి హెచ్ డబ్ల్యు ద్వితీయ సంవత్సర గ్రూపులో జిల్లా ప్రథమ స్థానం వచ్చింది. అలాగే సీఈసీ ద్వితీయ సంవత్సరం నందు జె ద్వారక 873/1000. కళాశాల ప్రథమ స్థానం సాధించింది. అలాగే ఎం పి హెచ్ డబ్ల్యు మొదటి సంవత్సరం మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు 100% ఉత్తీర్ణత సాధించారు. సిఇసి గ్రూప్ లో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని లకు కళాశాల సిబ్బంది మరియు తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

# ముఖాలు చూసి విచారణచేయను

## అవసరమైతే కేసీఆర్‌నూ విచారిస్తాం



- కాళేశ్వరంపై ప్రజాభిప్రాయసేకరణ
- అవసరమైతే కేసీఆర్‌నూ విచారిస్తాం
- నివేదికల ఆధారంగా పనిచేస్తాం : బాధ్యతల్లోకి జస్టిస్ ఘోష్
-మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి ఉత్తమ్
-ఫిర్యాదులకు ఆహ్వానం : రాహుల్ బొజ్జా

–హైదరాబాద్
కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై ప్రజాభిప్రాయ సేకరణ చేస్తామని జ్యుడీషియల్ విచారణ కమిషన్ చైర్మెన్ రిటైర్డ్ జస్టిస్ పినాకిని చంద్రఘోష్ వ్యాఖ్యానించారు. అవసరమైతే మాజీ సీఎం కేసీఆర్‌ను పిలిచి సమాచారం తీసుకుంటామని చెప్పారు. దీంతో సంబంధము న్న నిర్మాణ సంస్థలు, రాజకీయ నాయకులకు నోటీసులు జారీ చేస్తామన్నారు. ఎన్‌డీఎస్ఏ, విజిలెన్స్, కాగ్ రిపోర్టుల ఆధారంగా విచారణ జరుగుతుందన్నారు. గురువారం హైదరాబాద్ లోని బీఆర్‌ఆర్‌కే భవన్‌లోని ఆయన కార్యాలయానికి వచ్చారు. నోడల్ అధికారులతో తొలుత భేటీ అయ్యారు. రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆయన్ను కలిశారు. అనంతరం మీడియాతో స్వల్ప సమయం చిట్‌చాట్ చేశారు. కాళేశ్వరంపై నిపుణుల అభిప్రాయాలను తీసుకుని విచారణ ప్రారంభిస్తామని చెప్పారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వెళ్లి బ్యారేజీలను పరిశీలిస్తామని తెలిపారు. కుంగిన పిల్లర్లను చూసి, ప్రాజెక్టు డ్యామేజీ తీవ్రతను అంచనా వేస్తామని చెప్పారు. త్వరలోనే అవకతవకలపై పత్రికా ప్రకటనలు ఇచ్చి, ప్రజాభిప్రాయ సేకరణ చేస్తామని ప్రకటించారు. మూడు రోజుల్లో కార్యాచరణ ప్రారంభిస్తామ న్నారు. సాంకేతిక అంశాలనూ పరిగణనలోకి తీసుకుని విచారణ చేస్తామన్నారు. నేను ముఖాలు చూసి విచారణ చేయనని వ్యాఖ్యానించారు. ఎన్‌డీఎస్ఏతోపాటు ప్రాజెక్టు నిర్మాణంలో పాలుపంచుకున్న ఇంజినీర్లతో సమావేశమవుతానని వివరించారు. న్యాయ సమస్యలు రాకుండా విచారణ చేస్తామన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలిస్తామన్నారు. తొమ్మిది రకాల సమాచారాన్ని జస్టిస్ ఘోష్‌కు సాగునీటి శాఖ అధికారులు ఇవ్వగా, మరింత సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. శుక్ర, శనివారాల్లో అధికారులతో ప్రాజెక్టుపై సమగ్ర వివరాలు సేకరించనున్నారు. వారితో సమావేశమై ప్రాజెక్టుకు ఏర్పడిన ముప్పు, ఇతర అంశాలపై చర్చించనున్నారు. కమిషన్ విచారణా కార్యాలయాన్ని బీఆర్‌ఆర్‌కే భవన్‌లోని 8వ అంతస్థులో ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. తొలిదశలో కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరణ, అధికారులతో సమావేశాలు చేపట్టనున్నారు. రెండో దశలో క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా బ్యారేజీలను పరిశీలించనున్నట్టు తెలిసింది.

విచారణకు సహకరిస్తాం: జస్టిస్ ఘోష్‌తో మంత్రి ఉత్తమ్
జస్టిస్ చంద్రఘోష్ కమిషన్‌తో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం భేటీ అయ్యారు. నేటి నుంచి బ్యారేజీలపై కమిషన్ విచారణ ప్రారంభమైంది. ఈ క్రమంలో మొదటిరోజు కావడంతో కమిషన్‌ను మంత్రి ఉత్తమ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రఘోష్ కమిషన్‌కు కాళేశ్వరం అంశాలను వివరించారు. వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని కమిషన్‌ను మంత్రి విజ్ఞప్తి చేశారు. ఎన్‌డీఎస్ఏ నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని చెప్పారు. అవకాశం ఉంటే బ్యారేజీలకు మరమ్మతులు చేసి వచ్చే సీజన్‌కి డ్యామ్‌ని ఉపయోగంలోకి తేవాలని ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. కమిషన్‌కు అడిగిన వివరాలు, ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని ఉత్తమ్‌కుమార్ స్పష్టం చేశారు. మరో నాలుగైదు రోజుల్లో ఎన్‌డీఎస్ఏ రిపోర్టు రానుంద న్నారు. కేవలం రిపోర్టు ఆధారంగానే కాళేశ్వరానికి సంబంధించి ఎలాంటి నిర్ణయాలైనా ఉంటాయని వ్యాఖ్యానించారు.

ప్రజాభిప్రాయ సేకరణకు నోటిఫికేషన్ :రాహుల్‌బొజ్జా
కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ప్రజల ఫిర్యాదులు, నివేదనల సమర్పణకు ప్రభుత్వం బహిరంగ ప్రకటన చేసింది. దరఖాస్తులను సీల్డ్ కవర్‌లో విచారణ కమిషన్‌కు అందజేయవచ్చని తెలియజేసింది. ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి మూడు గంటల్లోపు హైదరాబాద్‌లోని బీఆర్‌ఆర్‌కే భవన్ 8వ అంతస్థులోని కమిషన్ కార్యాలయానికి వ్యక్తిగతంగా గానీ, లేదా పోస్టు ద్వారా సమర్పించే అవకాశాన్ని కల్పించారు. మే 31 వరకు నోటరీ అఫిడవిట్లు జత చేసి, సాక్ష్యాలతో ఫిర్యాదులు చేయాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన నిర్మాణ, నాణ్యత, నిర్మాణపరమైన లోపాలు, బాధ్యులను గుర్తించడం, నిధుల దుర్వినియోగం తదితర అంశాలపై కమిషన్ విచారణ చేయనున్నది. ఈ మేరకు గురువారం సాగునీటి పారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా బహిరంగ ప్రకటన విడుదల చేశారు. సాక్ష్యాధారాలు లేని ఫిర్యాదులను తిరస్కరిస్తామని పేర్కొన్నారు. కాళేశ్వరం విచారణ కమిషన్, బీఆర్‌ఆర్‌కే భవన్, డి బ్లాక్, 8వ అంతస్థు, సచివాలయం సమీపం, హైదరాబాద్–500063 చిరునామాకు ఫిర్యాదులు పంపవచ్చని గుర్తు చేశారు. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చట్టం, 1952(కేంద్ర ప్రభుత్వం చట్టం నెంబరు 60/1952, సెక్షన్ 3) ద్వారా సంక్రమించిన అధికారాలతో జస్టిస్ పినాకిని ఘోష్ విచారణ కమిషన్‌ను ప్రభుత్వం నియమించినట్టు తెలిపారు.




# కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ ఒకటే

**సిద్దిపేటలో కేంద్ర హౌంశాఖ మంత్రి అమిత్ షా**

**- మోడీ మూడోసారి ప్రధాని అయ్యాక తెలంగాణలో అవినీతి అంతం**

**-రాష్ట్రంలో 12 లోక్‌సభ స్థానాలను గెలిపించాలి**

**-సహారా ఇండియా పేమెంట్స్ చెల్లించాలంటూ సభలో కార్మికుల ప్లకార్డుల ప్రదర్శన**

-సిద్దిపేట:

కాళేశ్వరం, ఇతర పథకాల్లో అవినీతి జరిగితే కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని కేంద్ర హౌం శాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. గురువారం సిద్దిపేట డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన బీజేపీ విశాల జనసభ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. పదేండ్ల పాలనలో మోడీ ఎన్నో సమస్యలను పరిష్కరించారని అన్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం మోడీ కేసులు గెలిచి గుడిని ప్రారంభించారని తెలిపారు. మెదక్ నుంచి రఘునందన్ రావును గెలిపించాలని, మూడోసారి మోడీని ప్రధానమంత్రిని చేద్దామని అన్నారు. తెలంగాణలో బీజేపీని కనీసం 12 లోక్‌సభ స్థానాల్లో గెలిపిం చాలని కోరారు. తెలంగాణలో విమోచన దినోత్సవం నిర్వహిం చడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ పార్టీకి భయపడు తున్నాయని, బీజేపీ వచ్చాక సెప్టెంబర్ 17న తప్పకుండా నిర్వహి స్తామని చెప్పారు. మోడీ ప్రధాని అయితేనే తెలంగాణలో అవినీతి అంతమవుతుందన్నారు. కార్యక్రమంలో మెదక్, మల్కా జిగిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థులు రఘునందన్ రావు, ఈటల రాజేం దర్, బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రేమేందర్ రెడ్డి, ఆకుల విజయ, బీజేపీ సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల అధ్యక్షులు మోహన్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్, గోదావరి నాయకులు పాల్గొన్నారు.

సహారా ఇండియా పేమెంట్స్ చెల్లించాలంటూ..

కార్మికుల ప్లకార్డుల ప్రదర్శన

సహారా ఇండియాలో పాలసీలు చేసిన ప్రజలకు సెటిల్మెంట్ ద్వారా డబ్బులు అందించడానికి కృషి చేయాలని కేంద్ర హౌం శాఖ మంత్రి అమిత్ షాను ఏజెంట్లు, పాలసీదారులు ప్లకార్డులను ప్రదర్శించి కోరారు. సిద్దిపేటలో గురువారం జరిగిన బీజేపీ విశాల జనసభ బహిరంగ సభలో అమిత్‌షా మాట్లాడుతుండగా ఆర్మూర్, నిజాంబాద్, కామారెడ్డి, మెట్ పల్లి, సిద్దిపేట, నిర్మల్ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన సహారా ఇండియా ఏజెంట్లు, బాధితులు ప్లకార్డులను ప్రదర్శించారు. అక్కడే ఉన్న పోలీసులు, బీజేపీ నాయకులు వారిని వారించి కూర్చోబెట్టారు.

# రాజపేటలో ఇద్దరు ఆత్మహత్య

**- అక్రమ సంబంధమే కారణం**

ప్రజా గొంతుక /రాజాపేట

రాజాపేట మండల కేంద్రంలోని బేడ జంగాల కాలనీలో గురువారం ఇద్దరు వ్యక్తులు ఉరేసుకున్న సంఘటన నెలకొంది. చింతల కొండమ్మ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రాజపేట మండల కేంద్రంలోనిబేడ జంగాల కాలనీ కి చెందిన చింతల పులేందర్ (40), బచ్చన్నపేట కు చెందిన పస్తం ముత్యాలు భార్య కనకలక్ష్మి(35) లు చింతల పులేందర్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో పైకప్పు ఇనుప రాడ్ కు ఒకే చీరతో ఉరేసుకొని బలవన్మరణం మరణం పొందినట్లు చెప్పారు. ఈ జంట ఆత్మహత్యలకు అక్రమ సంబంధమే కారణమని తెలిపారు. ఈ సంఘటన చూసిన పులేందర్ భార్య కొండమ్మ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు





చేస్తున్నట్లు మృతి చెందిన ఇద్దరినీ పోస్ట్ మార్టం నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.